# ఏసీడీ విద్యుత్ బిల్లుల రద్దు కోసం బీజేపీ నిరసన

మొదటి పేజీ తరువాయి ..

అడ్డగోలు చార్జీల పెంపుతో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు జీవించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కరెంటు, ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్, డీజిల్ చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, ఇంటి పన్ను, మద్యం ధరల పెంపు ఇలా ఏ ఒక్క రంగాన్ని కూడా వదిలిపెట్టకుండా కెసిఆర్ సర్కార్ విపరీతంగా ధరలను పెంచి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని ,ప్రజల రక్తం తాగుతుందని మండిపడ్డారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగదారులను దోపిడీ చేయడమే లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నట్టు స్పష్టంగా కనబడుతుందన్నారు. విద్యుత్ బిల్లులలో ఏ సి డి డ్యూ పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడడం అన్యాయమన్నారు.

వందల్లో బిల్లులు వచ్చే వారికి వేలల్లో బిల్లులు చెల్లించాలని విద్యుత్ బిల్లులు పంపిణీ చేయడం దారుణమన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం మూరెడు ఖర్చు చేస్తే, తిరిగి అదే ప్రజల నుండి బారెడు వసూలు చేస్తుందని, ఏ సి డి డ్యూ పేరిట విధించిన బిల్లులే ఇందుకు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమం , అభివృద్ధి కొరకు కెసిఆర్ ప్రభుత్వం చారన ఖర్చు చేసి అక్రమంగా బారాన దండుకుంటుందని దుయ్యబట్టారు. ప్రస్తుత నెలలో వేలల్లో వచ్చిన ఏ సి డి బిల్లులను చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని, విద్యుత్ వినియోగంతో సంబంధం లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా విద్యుత్ వినియోదారుడైతే చాలు అన్నట్లు విద్యుత్ పంపిణీ సంస్థ వ్యవహరిస్తూ, అక్రమంగా అడ్డగోలు బిల్లులు విధించడం సమంజసం కాదన్నారు . ఏసీడీ డ్యూ పేరిట ప్రజానీకానికి విద్యుత్ పంపిణీ సంస్థ, ప్రభుత్వం విద్యుత్ షాక్ ఇచ్చినట్లు ఉందని, విద్యుత్ బిల్లుతోపాటుఏ సి డి మొత్తాన్ని కూడా చెల్లించాలని ప్రజానీకాన్ని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. వందల్లో బిల్లులు చెల్లించే సామాన్య పేద తరగతి ప్రజానీకం ప్రస్తుతం వచ్చిన వేల రూపాయలబిల్లులు కట్టలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.. ముఖ్యంగారాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో ఏడుసార్లు విద్యుత్ బిల్లులను గణనీయంగా పెంచిందని, కస్టమర్ చార్జీలు, డెవలప్మెంట్ చార్జీలతో లోగడనే విద్యుత్ వినియోగదారులను అడ్డగోలుగా దోచుకుందని , తిరిగి నేడు ఏ సి డి డ్యూ పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతుందనిఆరోపించారు. ప్రభుత్వం అధికారికంగా సామాన్యులను దోచుకుంటుందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజానీకంపై చిత్తశుద్ధి ఉంటే తక్షణంఏ సి డి డ్యూ బిల్లులను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కొరటాల శివరామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శులు కళ్లెం వాసుదేవ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకటరెడ్డి, కన్న కృష్ణ, ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శులు రాపర్తి ప్రసాద్, మంజుల వాణి,బింగి కరుణాకర్, జిల్లా ఆఫీస్ సెక్రెటరీ మాడుగుల ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర జానపట్ల స్వామి అలివేలు సమ్మిరెడ్డి జెల్ల సుధాకర్ ఊగిలే సుధాకర్ మాసాడి ముత్యంరావు,ఎడమ సత్యనారాయణ రెడ్డి,దుబాల శ్రీనివాస్, ముత్యాల జగన్ రెడ్డి,మాడ గౌతమ్ రెడ్డి, కార్పొరేటర్లు కచ్చు రవి పెద్దపల్లి జితేందర్, నాయకులు దురిశెట్టి సంపత్, బండారి గాయత్రి, జాడి బాల్రెడ్డి, బల్బీర్ సింగ్, సోమిడి వేణు,యండి పర్వేజ్, పుప్పాల రఘు, గడ్డం నాగరాజ్, పాదాం శివరాజ్, ఆవుదుర్తి శ్రీనివాస్, కడార్ల రతన్, మాడిశెట్టి సంతోష్, రాపాక ప్రవీణ్, మావురపు సుదర్శన్ రెడ్డి , కోల అశోక్, జీడి మల్లేష్, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆదిరెడ్డి పాల్గొన్నారు.



విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

## రేణికుంటలో బేటి బచావో.. బేటి పడావో



మానకొండూర్, కెరటం న్యూస్

తిమ్మాపూర్ మండలం లోని రేణికుంట మహిళా సంఘం భవనం లో గ్రామ సర్పంచ్, సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు బోయిని కొంరయ్య ఆధ్వర్యంలో జాతీయ బాలికల వారోత్సవాలు నిర్వహించారు బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లల సంరక్షణ.. ఆడపిల్లల చదువు, ఆడపిల్లల బ్రూణహత్యల నివారణ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఐసీడీఎస్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సరస్వతి, సూపర్వైజర్ శీలత, ఎంపీవో కిరణ్ కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

మానకొండూర్, కెరటం న్యూస్

ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై సామాన్యులపై ఏసీడీ చార్జీల పేరుమీద చేస్తున్న దోపిడీపై నుస్తులాపూర్ కరెంటు ఏడీ ఆఫీస్ ఎదురుగా నేడు 10 గంటలకు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అద్యక్షుడు మోర పెళ్లి రమణారెడ్డి తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సుభాష్‌చంద్రభోస్‌కు ఘన నివాళి

మొదటి పేజీ తరువాయి ..

సుభాష్ చంద్రబోస్ గొప్ప మేధావి,మహా నీయులని ఆయన సేవలు మరవలేనివని ఆల్ ఇండియాఫార్వార్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి పేర్కొన్నారు. సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్బంగా ఆయన విగ్రహానికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కరీంనగర్ లోని వృద్ధ ఆశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్బంగాఅంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావనతో ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడని పేర్కొన్నారు.కార్యక్రమం లో ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, ఏఐఎస్ బి జనరల్ సెక్రెటరీ గవ్వవంశీధర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పులి మాటి సంతోష్ కుమార్, చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, జిల్లా అధ్యక్షుడు శంకర్ కురువెల్లి, భావన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బెక్కంటి రమేష్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో..**

ఆజాద్ హింద్ పౌజ్ స్థాపించి బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రపోయిన యోధుడు , దేశ స్వతంత్ర సంగ్రామంలో కీలక పాత్ర పోషించిన వీరుడు, దేశ మొట్టమొదటి సైన్యాధిపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. పరాక్రమ దివస్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ సుభాష్ నగర్ లో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు.




వికలాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్న అంబటి బోజిరెడ్డి

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో..**

మాజీ ఏఐసిసి అధ్యక్షులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధులు ఆజాద్ హింద్ పౌచ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ భారతదేశం గర్వించదగ్గ గొప్ప నాయకులని కొనియాడారు. నేతాజీ స్ఫూర్తితో నేటి యువత ఈ దేశ రక్షణ కోసం సైనికులుగా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వెన్న రాజ మల్లయ్య బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ రామిడి రాజిరెడ్డి సలీమ్ ఉద్దీన్ నూనె గోపాల్ రెడ్డి కంకణాల అనిల్ కుమార్ నాత శ్రీనివాస్ అజయ్ కరీం తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గం ప్రమాణస్వీకారం



ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులతో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మొదటి పేజీ తరువాయి ..

తొలిపొద్దు పర్యటనలో తిమ్మాపూర్ మండలంలోని మొగిలిపాలెం, పర్లపల్లి, నల్లగొండ, మక్తపల్లి, మహాత్మానగర్ గ్రామాలలో ఆదివారం ఉదయం మానకొండూర్ ఎ మ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటించారు. ఈ సందర్భంగా పలువురి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెలల్యేకు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళ హారథులతో, నుదుట తిలకం దిద్దుతూ, తామే స్వయంగా అల్లిన దండలను రసమయి గారి మెడలో వేస్తూ ఆత్మీయ స్వాగతం పలికారు.

**కొత్తగట్టు ఆలయ పాలకవర్గ పదవీ ప్రమాణస్వీకారం..**

శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గ పదవీ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన, ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ హాజరయ్యారు. పురోహితులు ఆయనకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మత్స్యగిరీంద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మెన్ సాగి మల్హర్ రావు, పాలక వర్గం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గుట్టపై 28 అడుగుల మత్స్యగిరీంద్ర స్వామి వారి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.